Region:

| | | | |
|---|---|---|---|
| Client | : Bangalore Nano 2008 | Lead | : Inauguration Bangalore Nano |
| Publication | : Sakshi | Date | : 14 Dec 2008 |
| Section | : Pg-7 | Method | : Conference |

# 'నానో'పై విస్తృత స్థాయి చర్చ జరపాలి

**బెంగళూరు, న్యూస్‌లైన్ :**

వేగంగా అభివృద్ధి చెందుతున్న నానో టెక్నాలజీ వల్ల కలిగే లాభాలనే కాకుండా నష్టాలను కూడా దృష్టిలో పెట్టుకుని నానో శాస్త్రవేత్తలు విస్తృతంగా చర్చ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత ఉప రాష్ట్రపతి ఎం.హమీద్ అన్సారి అభిప్రాయపడ్డారు. శనివారం నగరంలో ఏర్పాటు చేసిన బెంగళూరు నానో సదస్సును ఆయన ప్రారంభించి నానో శాస్త్రవేత్త డాక్టర్ దీపంకర్ చక్రవర్తికి జాతీయ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అన్సారి మాట్లాడుతూ దేశ ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడే నానో టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా విధి విధానాలు రూపొందించాలన్నారు. కొత్తగా ఏ టెక్నాలజీ అభివృద్ధి చెందినా దాని వల్ల సమాజంపై కలిగే దుష్పరిణామాల గురించి కూడా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. నానో టెక్నాలజీ రంగంలో జరుగుతున్న పరిశోధన ఫలితాలు సామాన్యుల అభివృద్ధికి దోహద పడాలన్నారు. ప్రైవేటు భాగస్వామ్యంతో పాటు జాతీయ అంతర్జాతీయ భాగస్వామ్యం పొంది టెక్నాలజీ విస్తృత అభివృద్ధికి కృషి జరగాలన్నారు. సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ శాస్త్రవేత్త, ప్రధాన మంత్రి విజ్ఞాన సలహ పరిషత్తు అధ్యక్షుడు పీఎన్ఆర్ రావు మాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో నేడు చైనా, జపాన్ దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయని, నానో టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటే భారత్ పరిపూర్ణత సాధిస్తుందన్నారు. అదే విధంగా దేశంలోని అన్ని రాష్ట్రాలు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. నానో టెక్నాలజీ రంగాన్ని కర్ణాటక ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కొనియాడారు. కార్యక్రమంలో గవర్నర్ రామేశ్వర్ ఠాకూర్, రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ వీఎస్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.




ప్రొఫెసర్ దీపంకర్ చక్రవర్తికి జాతీయ అవార్డును అందుజేస్తున్న ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారి